అరగంట ముందే వచ్చిన కేటీఆర్

- మూడు గంటల పాటు సాగిన పర్యటన

భూదాన్ పోచంపల్లి: రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, చేనేత జౌళి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శనివారం భూదాన్‌పోచంపల్లిలో నేతన్న విగ్రహావిష్కరణతో పాటు సాయిని భరత్ కళాపునర్వి హ్యాండ్లూమ్ యూనిట్, మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చారు. అయితే మంత్రి షెడ్యూల్ కంటే అరగంట ముందే వచ్చి హల్‌చల్ చేశారు. ఉదయం 11 గంటలకు రావాల్సి ఉండగా 10.30 గంటలకే మంత్రి కేటీఆర్ పోచంపల్లికి చేరుకొన్నారు. అప్పటికే స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, పలువురు ఎమ్మెల్యేలు వచ్చారు. కానీ, విద్యుత్ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆలస్యంగా 11.15కు చేరుకొన్నారు. 10.45 గంటలకు అకస్మాత్తుగా వర్షం కురవడంతో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. అలాగే షెడ్యూల్‌లో మంత్రి కేటీఆర్ పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు విజిట్ లేదు. కానీ, అప్పటికప్పుడు మంత్రి హ్యాండ్లూమ్ పార్కును సందర్శించారు. అలాగే సమావేశానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రైవేట్ బస్సులలో భారీగా కార్మికులకు సమావేశానికి తరలివచ్చారు. సమావేశం ఏర్పాటు చేసిన స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాలు చేనేత కార్మికులతో కిక్కిరిసిపోయింది. లోనికి వెళ్లడానికి పాసులున్నవారికే పోలీసులు అనుమతి ఇస్తుండటంతో, పాసులు లేని కారణంగా చాలా మంది స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు బయటనే ఉండిపోయారు. దాంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అలాగే మంత్రి కేటీఆర్‌ను స్థానిక నాయకులు, సర్పంచులు మంత్రి కేటీఆర్‌ను సన్మానించడానికి సభావేదికపై అనుమతినివ్వక పోవడంతో వారు నిరాశచెందారు. స్థానిక యువకులు, మహిళలు మంత్రి కేటీఆర్‌తో ఫొటోలు దిగడానికి, షేక్ హ్యాండ్ ఇవ్వడానికి పోటీపడ్డారు. సభలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతున్నప్పుడు సభలో పెద్ద ఎత్తున ప్రజలు చప్పట్లు, ఈలలు వేశారు. మీడియా పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడంతో మీడియా, పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. దాంతో అక్కడే ఉన్న మంత్రి జగదీశ్‌రెడ్డి కల్పించుకొని మీడియా పట్ల సామరస్యంగా వ్యవహరించాలని పోలీసులకు సూచించారు.


చేనేత వారోత్సవాల్లో సభా వేదికపై కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని పరిచయం చేస్తున్న మంత్రి కేటీఆర్


శంకుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

మంత్రి పర్యటన సాగిందిలా..

- ఉదయం 10.30 గంటలకు మంత్రి కేటీఆర్ పోచంపల్లి చేరుకొని ముందుగా ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
- 10.45 గంటలకు సాయిని భరత్ కళా పునర్వి హ్యాండ్లూమ్ యూనిట్ సందర్శించి యూనిట్‌ను ప్రారంభించారు. అక్కడే మగ్గాలు, ట్విస్టింగ్ యూనిట్, కార్మికులతో, సాయిని భరత్‌తో మాట్లాడి 45 నిమిషాలు గడిపారు.
- 11.30 గంటలకు కనుముకుల పరిధిలో గల హ్యాండ్లూమ్ పార్కు సందర్శించి భవనాలను పరిశీలించారు. పూజలు చేశారు.
- 12.25కు పోచంపల్లిలో నేతన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు
- 12.35లకు మున్సిపాలిటీలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు.
- 12.45 మంత్రి కేటీఆర్ బాలాజీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు చేరుకొన్నారు. చేనేత కార్మికులనుద్దేశించి 20 నిమిషాల పాటు ప్రసంగించారు.
- మధ్యాహ్నం 1.30 గంటలకు తిరిగి హైదరాబాద్‌కు వెళ్లారు.


మంత్రి కేటీఆర్‌కు ఇక్కత్ శాలువా కప్పి సన్మానిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


చేనేత కార్మికులకు సబ్సిడీ చెక్కులను అందజేస్తున్న మంత్రి కేటీఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే


కార్మికులకు గుర్తింపుకార్డులు అందజేస్తున్న మంత్రి కేటీఆర్ చిత్రంలో మంత్రి జగదీష్‌రెడ్డి


పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ తాళంచెవులు మంత్రి కేటీఆర్‌కు అప్పగిస్తున్న అధికారులు


జాతీయ చేనేత వారోత్సవాల్లో పాల్గొన్న చేనేత కార్మికులు


మంత్రి కేటీఆర్‌తో కలచాలనం చేయడానికి పోటీపడుతున్న యువకులు

క్లుప్తంగా

చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడిగా 'కటుకం'


కటుకం వెంకటేశంను సన్మానిస్తున్న చేనేత నాయకులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన కటుకం చిన్నవెంకటేశం జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజా ఉత్తర్వులు జారీచేశారు. చిన్నవెంకంటేశంను పద్మశాలీ సంఘం నాయకులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బింగి బాలరాజు, బింగి పాండు, చెన్న నర్సింగరావు, ఎలగందుల వెంకటేశం, ఆడెపు భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామన్నపేట : తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎస్‌కే చాంద్ డిమాండ్ చేశారు. ఈనెల 20న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యమకారులకు పెన్షన్లు, హెల్త్‌కార్డులు, ఉచిత బస్‌పాస్, ట్రైన్‌పాసులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గుండ్లపల్లి బాలయ్య, భీంపాక ఉమ, ఆళ్ల బాలకృష్ణ, బెడిద లింగస్వామి, బొడ్డుపల్లి లింగయ్య, యాకుబ్, రామచంద్రం, నర్సింహ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో జీనియస్ విద్యార్థి


విద్యార్థికి జ్ఞాపిక అందజేస్తున్న కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి

భువనగిరి : పట్టణంలోని జీనియస్ హైస్కూల్ విద్యార్థి ఆర్.ఆరుష్‌కు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం లభించింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 3 నిమిషాల 22 సెకండ్లలో 60 రకాల కార్ల పేర్లు, మోడల్స్ వాటి లోగోల తో పాటు వాటిని తయారు చేసిన దేశం పేర్లను చెప్పి రికార్డు నమోదు చేసుకున్నారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డు వారు అందజేసిన జ్ఞాపిక, సర్టిఫికెట్‌ను కరస్పాండెంట్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ థామస్ చాకో, ఏవో రవికుమార్, అకాడమిక్ ఇంచార్జి పాటిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుమ్మల నర్సయ్యకు ప్రముఖుల నివాళి


నర్సయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ వెంకట్‌రెడ్డి

వలిగొండ : గుండెపోటుతో మృతి చెందిన వలిగొండ మండలంలోని నరసాయగూడేనికి చెందిన మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య మృతదేహానికి శనివారం పలువురు రాజకీయ నేతలు నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, పంజాల రామాంజనేయులుగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సునీతను కలిసిన నాయకులు

బొమ్మలరామారం : మండలంలోని ఖాజీపేట్ గ్రామస్తులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని శనివారం యాదగిరిగుట్టలోని ఆమె నివాసంలో కలిశారు. ఖాజీపేట్‌ను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన విప్ సునీతను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె సమక్షంలో పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొడిమాల శ్యామ్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, బాసారం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

14న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలి

గుండాల : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న మోత్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. భూ సమస్యలు, స్థానిక ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో ధర్నా కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, చింతకింది సోమరాజ్, వడ్డేపల్లి లక్ష్మణ్, పిట్టల చంద్రయ్య, శాంతమ్మ, వడ్డేపల్లి లక్ష్మి, కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 14న మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు, కల్కురి రాంచందర్, వాకిటి వెంకట్‌రెడ్డి, బుగ్గ చంద్రమౌళి, కర్ణకంటి యాదయ్య, దొడ్డి భిక్షపతి పాల్గొన్నారు.


గుండాల : కరపత్రాలు విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

యాదగిరిగుట్ట : మండలం కేంద్రంలో ఈనెల 14న భూ సమస్యలు, స్థానిక సమస్యలు పరిష్కారానికై తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మంగ నర్సింహులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మండలంలో అనేక ప్రజా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, గతంలో ఇంటి స్థలాలకు పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన వారందరికీ వెంటనే స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, నాయకులు ఎస్‌కే లతీఫ్, బండ్రెడ్డి ఈశ్వర్‌రెడ్డి, నల్ల మల్లయ్య, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీబంధు ఇవ్వాలని బీజేపీ ఆధ్వర్యంలో దీక్ష


దీక్షలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు

భువనగిరి : బీసీలకు బీసీబంధు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలలోని అన్ని కులాలకు బీసీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను విభజించి పాలించాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ప్రభుత్వం కొన్ని బీసీ కులాలకు మాత్రమే బీసీ బంధు ఇస్తామనడం సరికాదన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. పేదల కోసం రాష్ట్రం ప్రభుత్వం 3 లక్షల ఇళ్లు ఇవ్వకుండా కేంద్రం ఇచ్చిన 2 లక్షల ఇళ్లు మాత్రమే ఇవ్వడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు తునికి దశరథ, రత్నపురం శ్రీశైలం, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, జనగాం కవితానర్సింహాచారి, నల్లమాసు సుమవెంకటేశ్వర్లు, నాయకులు వెంకటేష్, సుర్వి లావణ్య, పట్నం కపిల్, ఉడుత భాస్కర్, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుకు నిధులు మంజూరు

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.41.60 లక్షల నిధులు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. బ్రరీ బిల్డింగ్ పెండింగ్ పనులకు రూ.5లక్షలు, కొలనుపాక ఫ్రెండ్స్ క్లబ్‌కు రూ.5లక్షలు, పద్మశాలీ భవన నిర్మాణానికి రూ.5లక్షలు, 4వ వార్డులోని డ్రెయినేజీ నిర్మాణానికి రూ.5లక్షలు, 8వ వార్డులో యూత్ బిల్డింగ్‌కు రూ.5 లక్షలు వీటితో పాటు పలు పెండింగ్ పనులకు సీడీఎఫ్ నిధులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నర్సింహులు, కందుల శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, కుండె సంపత్, మాజీ సర్పంచ్ చింతకింది మురళీ, దయ్యాల సంపత్, ఆత్మ డైరెక్టర్ జెల్లి నర్సింహులు, సర్పంచ్ శ్రీశైలం, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

చలమల్ల కృష్ణారెడ్డికి సన్మానం


కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ : గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించేందుకు ప్రజా చైతన్యయాత్ర పేరిట పాదయాత్ర చేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డిని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. పార్టీని మరింత బలోపేతం కావడానికి పాదయాత్ర దోహదపడనుందన్నారు. పాదయాత్రలో భాగంగా మర్రిగూడ వద్ద ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు కేతరాజు అచ్చయ్య, దయాకర్‌రెడ్డి, రాజేష్, కృష్ణ, లింగస్వామి, హుసేన్, యాదయ్య, సురేష్, ప్రవీణ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాల విక్రయాలు

మోత్కూరు : పట్టణ సబ్ పోస్టాఫీస్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ జాతీయ జెండాలను జోరుగా విక్రయిస్తున్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ గర్ కా తిరంగ్ జెండా ప్రధానమంత్రి మోదీ నినాదంతో శనివారం మండలంలో సుమారు 950 జాతీయ జెండాలను విక్రయించారు. మోత్కూరు పట్టణంలో 200జాతీయ జెండాలు, ఒక్కో గ్రామంలో 30జెండాలు విక్రయించాలని లక్ష్యం నిర్దేశించినట్టు ఇన్‌చార్జ్ సబ్ పోస్ట్‌మాస్టర్ అశోక్ తెలిపారు.

గడువు తీరిన కేక్‌ల అమ్మకం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఓ బేకరీలో గడువు తీరిన కేక్‌లను అమ్ముతున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఓ బేకరిలో గడువు తీరిన కేక్ విక్రయించడంతో సదరు వినియోగదారుడు శుక్రవారం రాత్రి బేకరీ యజమానితో గొడవకు దిగారు. మున్సిపల్ కేంద్రంలోని వడ్డెరకాలనీకి చెందిన గొలుసుల శ్రీశైలం అరకేజీ కేక్‌ను కొడుకు బర్త్ డే కోసం కొనుగోలు చేశారు. అదే రాత్రి ఇంటి వద్ద కేక్ కట్ చేసి పిల్లలకు పంచి పెట్టగా కేక్ మొత్తం దుర్వాసన వస్తూ బూజు పట్టి నల్లగా మారినట్టు గుర్తించారు. ఆ కేక్ తీసుకువచ్చి దుకాణాదారుడితో శ్రీశైలంతో పాటు బంధువులు నిలదీశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తానని అనడంతో దుకాణాదారుడు శ్రీశైలంను బతిమిలాడటంతో వివాదం సర్దుమణిగింది.

అదనపు నిధుల మంజూరుకు ఎమ్మెల్యే హామీ

రామన్నపేట : మండల కేంద్రంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి ప్రస్తుతం మంజూరైన రూ.15లక్షలకు అదనంగా మరో రూ.15లక్షలు మంజూరు చేయడానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హామీ ఇచ్చినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు తిరుగుడు మల్లికార్జున్ తెలిపారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన మండల యాదవ సంఘం, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యేను నార్కట్‌పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జంగిలి నర్సింహ, విద్యావంతుల వేదిక అధ్యక్ష, కార్యదర్శులు గోగు వెంకటేష్, చల్ల ఆనంద్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల ఉపేందర్, నాయకులు కన్నెబోయిన బలరాం, దోమల సతీష్, రేఖ యాదయ్య, మల్లేశం, ఐలయ్య, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.


యాదవ సంఘం నాయకులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లింగయ్య

నిధులు మంజూరు చేయడం హర్షణీయం


మోటకొండూర్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

యాదగిరిగుట్ట రూరల్ : నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సహకారంతో సీడీపీ నుంచి రూ.4.71కోట్లు, ఏడు చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి మరో రూ.24.02కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కర్రె వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో మండలంలో పెద్దకందుకూరు వాగు మీద చెక్‌డ్యామ్‌లకు రూ.1.14కోట్లు, చిన్నకందుకూరు వద్ద రూ.1.65కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

మోటకొండూర్ : మండల అభివృద్ధికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సీడీపీ నిధుల నుంచి రూ.4.35కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన వెంట జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, అనంతుల జంగారెడ్డి, ఎర్ర మల్లేష్, బాల్ద సిద్దులు, ఎండీ బురాన్, సుధీర్, నర్సింగ్‌యాదవ్ ఉన్నారు.

ఆటో కార్మికుల వినతి

యాదగిరిగుట్ట : యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించి తమను ఆదుకోవాలని కోరుతూ దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌కు శనివారం ఆటో కార్మికులు వినతిపత్రం అందజేశారు. ప్రధానాలయం ఉద్ఘాటన జరిగిన నాటి నుంచి కొండపైకి ఆటోలను అనుమతించడం లేదని, దీంతో 300 కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి కొండపైకి ఆటోను అనుమతించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గడ్డమీది దేవేందర్‌గౌడ్, మన్సూర్‌పాషా, బాకీ మొగులయ్య, బాలరాజు, ఆవుల సత్యం, పలువురు ఆటో కార్మికులు ఉన్నారు.


దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆటో కార్మికులు

ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వస్తూపుల అభిలాష్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో 1936 ఆగస్టు 12న ఏఐఎస్‌ఎఫ్ సంఘం ఆవిర్భవించిందన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భరతమాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి ఎం.జాని, నాయకులు భగవాన్, కోమల్, భాను, శివ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని మానాయికుంట గ్రామంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ పాల్గొని సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వంశీ, ప్రేమ్, సుమంత్, అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు.


భువనగిరిటౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న అభిలాష్

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : మండల పరిధిలోని చింతలగూడెం గ్రామానికి చెందిన నిరుపేద యువ రైతు కొమిరెళ్లి రాజశేఖర్‌రెడ్డి ఇటీవల అప్పులబాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతడి కుటుంబాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి శనివారం గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందజేశారు. అదే విధంగా పిల్లల చదువులకు సైతం సాయం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

వలిగొండ : మండలంలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన జిట్ట లింగస్వామి ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందాడు. దీంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతడి కుటుంబ సభ్యులకు రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ నూతి రమేష్, మల్లేశం, మోటె నర్సింహ, బోళ్ల శ్రీనివాస్, భాస్కర్ ఉన్నారు.


చౌటుప్పల్ : ఆర్థికసాయం అందజేస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లికి చెందిన సీసా రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి యాదగిరిగుట్ట ప్రాథమిక సహకార సంఘం తరుపున చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి రూ.10వేల ఆర్థికసాయాన్ని శనివారం ఆయన కుమారుడు కృష్ణగౌడ్‌కు అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ సీఈఓ ఆంజనేయులు, సిబ్బంది తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అడ్డగూడూరు : సైబర్ నేరాలపై మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ డి.నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్లు లిఫ్ట్ చేయవద్దని సూచించారు.

బీఎస్పీ నాయకుల ముందస్తు అరెస్టు

చౌటుప్పల్ : బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిర్వహించతలపెట్టిన సత్యాగ్రహ దీక్షకు వెళ్తున్న ఆ పార్టీ మండల నాయకులను పోలీసులు శనివారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. కొంత మంది నాయకులు మండల పరిధిలోని దండుమల్కాపురం వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

ఆగ్రోస్ యూనియన్ అధ్యక్షుడిగా కిషన్

వలిగొండ : మండలంలోని ఆగ్రోస్ ఉద్యోగుల యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సుక్క కిషన్, ఉపాధ్యక్షుడిగా మలుగ మధు, మాటూరు శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా లగ్గోని రాఘవేందర్, కోశాధికారిగా పల్లెర్ల మధు, కార్యదర్శిగా సూర్య ప్రకాష్ ఎన్నికయ్యారు.

ఎస్ఆర్ రంగనాథన్‌కు నివాళి

వలిగొండ : గ్రంథాలయాల పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని శనివారం వలిగొండ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పబ్బు వెంకటరమణ, ఆంజనేయులు, గంగదారి దయాకర్, బతిని రాఘవేందర్, బాలుపాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పి.రాజ్యలక్ష్మి, అమరేందర్, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వాటర్ క్యాన్లు పంపిణీ

ఆలేరు రూరల్ : మండలంలోని శ్రీనివాస్‌పురంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, మండల శాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు నాయకులు నీలం వెంకటస్వామి, గాజుల దశరథ, కర్రె అజయ్ పాల్గొన్నారు.

గౌడ కులస్తులు తరలిరావాలి

గుండాల : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించనున్న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలకు గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జై గౌడ ఉద్యమ రాష్ట్ర కార్యదర్శి గూడ మధుసూదన్‌గౌడ్ కోరారు. శనివారం ఆయన గుండాల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్ : జిల్లా వ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై చర్చకోసం కలెక్టర్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం చౌటుప్పల్‌లో జరిగిన పార్టీ మండల కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చీరిక సంజీవరెడ్డి, గంగదేవి సైదులు, బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలని ఆందోళన

చౌటుప్పల్ : మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలంలోని ఎల్లంబావి గ్రామంలోని కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జంజిరాల శ్రీనివాస్, దాసరి మల్లేష్, ఎండీ.పాష, శ్రావణ్, వేణు, వెంకట్‌రెడ్డి, భాస్కర్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

ఆలేరురూరల్ : రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పడాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఇంటింటికి బీజేపీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర, జిల్లా నాయకులు బోగ శ్రీనివాస్, లక్ష్మి పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేస్తాం

భువనగిరి : రాబోయే ఎన్నికల్లో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ పోటీ చేస్తుందని ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కుందారపు కృష్ణాచారి అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికి ఉన్నాయన్నారు. నేటికి గ్రామాల్లో టీడీపీ పార్టీకి మంచి ఆదరణ ఉందన్నారు. సమావేశంలో భువనగిరి నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ మన్నె సంజీవరావు, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్‌గుప్త, ఎర్రబోయిన రమేష్‌యాదవ్, కల్లూరి నవీన్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, మీసాల నర్సింహ, లక్ష్మయ్య, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూసరి చంద్రశేఖర్‌గౌడ్, రేగు బీరప్ప, ధనుంజయ్య, సుధాకర్‌రెడ్డి, కనకరాజు, శంకర్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.